




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, ఫిబ్రవరి 28, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోదీ

- తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి శంఖారావం
- రెండు రోజుల పర్యటనకు షెడ్యూల్ ఖరారు
- మార్చి 4, 5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డిలలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 4న రాత్రి హైదరాబాద్‌లో బస

2లో

## లిక్కర్ కేసు: కవిత ఈడీ కేసు విచారణ సుప్రీం కోర్టులో మళ్లీ వాయిదా



ఢిల్లీ: లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై విచారణ మళ్లీ వాయిదా పడింది. ఈడీ తనకు జారీ చేసిన సమన్లను రద్దు చేయాలంటూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే బుధవారం పిటిషన్‌పై విచారణ జరగాల్సి ఉండగా.. తగినంత సమయం లేకపోవడంతో మరో తేదీన విచారిస్తామని కోర్టు తెలిపింది. లిక్కర్ కేసులో ఈడీ తనకు జారీ చేసిన సమన్లు రద్దు చేయాలని.. తనపై ఎలాంటి బలవంతపు (అరెస్ట్ లాంటి) చర్యలు ఈడీ తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆమె పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం ఇవాళ విచారణ జరపాల్సి ఉంది. అయితే తగినంత టైం లేకపోవడంతో.. వచ్చే నెల 13వ తేదీకి తదుపరి విచారణ వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులపై ఎమ్మెల్సీ కవిత కిందటి ఏడాది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఒక మహిళను విచారించేందుకు ఈడీ కార్యాలయానికి పిలవడంపై ఆమె పిటిషన్ దాఖలు చేశారు.



2లో

## ఆ కుట్రలను తిప్పికొట్టాలి

కాళేశ్వరంపై బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు

పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తున్నారు

కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవాలపై కరపత్రం విడుదల

# మెగా హెచ్ఎండీఏ!

### ఆర్ఆర్ఆర్ వరకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ విస్తరణ

- ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతాలను హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకురావాలన్న సీఎం
- రెండు రింగ్ రోడ్లను అనుసంధానిస్తూ రేడియల్ రోడ్లు
- ఓఆర్ఆర్‌లోపు ప్రాంతం, ఆర్ఆర్ఆర్ లోపు ప్రాంతం రెండు వేర్వేరు యూనిట్లుగా అభివృద్ధి ప్రణాళికలు
- సిటీతో పాటు శివారు మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత
- మాస్టర్ ప్లాన్ - 2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్‌కు రూపకల్పన
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్: హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ)ను రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) వరకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రస్తుతం ఏడు జిల్లాల్లో ఏడువేల చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న హెచ్ఎండీఏ సుమారు పదివేల చదరపు కిలోమీటర్ల మేరకు విస్తరించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సచివాలయంలో పురపాలక శాఖ, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి కొత్తగా రానున్న ఆర్ఆర్ఆర్ మధ్య ఉండే ప్రాంతాలను హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకుని రావాలని ఆదేశించారు. రెండు రింగ్ రోడ్లను అనుసంధానించేలా రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ఓఆర్ఆర్ లోపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా, ఆర్ఆర్ఆర్ లోపు ఉన్న ప్రాంతాన్ని మరో యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన సిటీతో పాటు కొత్తగా విస్తరిస్తున్న శివారు మునిసిపాలిటీల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని

(మిగతా 2వ పేజీలో)




## బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ అవినీతి, కుటుంబ పాలన పార్టీలే


విజయ సంకల్ప యాత్ర సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

2లో



2లో

## రాష్ట్రంలో పెరిగిన ఉష్ణోగ్రతలు



2లో

## నేడు కొత్త డీఎస్సీ నోటిఫికేషన్!

పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసిన పాఠశాల విద్యాశాఖ

## తప్పు కప్పించుకోవడానికే బీఆర్ఎస్ జిమ్మిక్కులు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: కమిషన్ల కోసమే ప్రాజెక్టులు గత ప్రభుత్వంలో కట్టారంటూ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ జలసౌధలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంకా ప్రాజెక్టు పూర్తి కావడానికి 1లక్ష 47 వేల కోట్లు కావాలన్నారు. కాళేశ్వరంలో 25 వేల కోట్ల పనులు ఎలాంటి డీపీఆర్ లేకుండా పనులు అలాట్ చేశారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి జిమ్మిక్కులు చేస్తోంది. బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డపై నిజాలు చెప్పకుండా.. తప్పులు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్లన మేడిగడ్డ పూర్తిగా నాశనం అయ్యింది. బీఆర్ఎస్ ఉచిత సలహాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. మేడిగడ్డను ఎన్‌డీఎస్ఏకు అప్పగించామని, నివేదిక

(మిగతా 2వ పేజీలో)









# భువనగిరి కాంగ్రెస్ టికెట్... ఆ నలుగురిలో ఎవరికో?!

- సీఎం రేవంత్ రెడ్డి పై ఇద్దరి ఆశలు కోమటిరెడ్డి బ్రదర్స్ పై మరో ఇద్దరి ఆశలు
- నలుగురిలో కాంగ్రెస్ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపెనో??



**యాదాద్రి, వార్త మిర్రర్ ప్రతినిధి**

భువనగిరి పార్లమెంటు అభ్యర్థులుగా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. భువనగిరి పార్లమెంట్ టికెట్ నలుగురు ముఖ్య నేతల్లో ఎవరికి లభిస్తుందో నన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సన్నిహితులైన ఇద్దరు నాయకులు టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ లో ఎన్నో ఏళ్లుగా పని చేస్తూ, అవకాశం కోసం ఒకరు నల్గొండ కోమటిరెడ్డి బ్రదర్స్ పై నమ్మకంతో ఇద్దరు, భువనగిరి లోక్ సభ అభ్యర్థిగా అవకాశాల కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, చలమల్ల కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ మద్దతుతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి, యువ నేత కోమటిరెడ్డి డా: సూర్య పవన్ రెడ్డి భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నలుగురు లో ఎవరికి భువనగిరి లోక్ సభ స్థానం లభిస్తుందో చూడాలి మరి .

# మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదం

## లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప.. లార్డ్స్ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



బాలాపూర్ , వార్త మిర్రర్ : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బడంగ్పేట్ లోని లార్డ్స్ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థులు ప్రదర్శించిన అనేక సైన్స్ నమూనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. తరగతిలో సైన్స్ పాఠ్యాంశం ద్వారా అభ్యసించిన అంశాలను వివిధ ప్రదర్శనలతో వర్కింగ్ మోడల్స్ తయారుచేసి వాటి పనితీరుపై విద్యార్థులు వివరణ ఇచ్చారు.



విద్యార్థులు ప్రదర్శించిన ఇస్రో, చంద్రయాన్, శ్రీశైలం ప్రాజెక్టు నమూనాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోదపడిందని అటువంటి సైన్స్ పై విద్యార్థులంతా మక్కువ పెంచుకోవాలన్నారు. భవిష్యత్తులో సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదుగుతున్న విద్యార్థుల మేధా కృషి అమోఘమన్నారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను సహకరించిన ఉపాధ్యాయ బృందానికి హై స్కూల్ ప్రిన్సిపల్ రామిడి సంతోష, ఇన్చార్జ్ రేఖ, డిన్ సంతోష్ అభినందించారు.

# లార్డ్స్ ఒలంపియాడ్‌లో విజ్ఞాన ప్రదర్శన



బాలాపూర్, వార్త మిర్రర్ బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో " జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వారి వారి మేధస్సుకు తగ్గట్టుగా విజ్ఞాన ప్రదర్శన చేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని చాటుతూ, వాహనాల ప్రమాదాలను నివారించే టెక్నాలజీ, ఆహార అలవాట్లను చెపుతూ సాగిన ప్రదర్శన చూపరులను అమితంగా ఆకర్షించింది.లార్డ్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ " విజ్ఞానం, వైజ్ఞానిక , సాంకేతిక సామర్థ్యం ప్రతి విద్యార్థికి అత్యంత ఆవశ్యకం అని విద్యార్థులందరూ విద్యలో రాణించాల"ని కోరారు...లార్డ్స్ డీన్ సతీశ్ కుమార్ తో కలిసి లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి వైజ్ఞానిక , సాంకేతిక ప్రపంచంలో నిమగ్నమైన చిన్నారులందరినీ అభినందించారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధనను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28:-(వార్తమిర్రర్) : నిమిషం నిబంధన తో విద్యార్థుల సంవత్సరం చదువులు బూడిదలో పోసిన పన్నీరు లా మారుతున్నాయని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ ఆరోపించారు. బుధవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు సంవత్సరంపాటు ఎంతో కష్టపడి చదివి చివరి క్షణంలో నిమిషం నిబంధన వల్ల నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మిర్యాలగూడ, దేవరకొండ కోన్ని ప్రాంతాలలో విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు దూరమయ్యారు. ఉచిత బస్సు సౌకర్యంతో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సులు రాక విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడి పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థుల జీవితంలో నీళ్ళు పోయడం చాలా దారుణ విషయమని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులతో మాట్లాడి నిమిషం నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లక్షలరూపాయలు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉన్నత ఉద్యోగస్తులే సమయ పాలన పాటించడం లేదని గ్రామిణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు 5నుంచి 10నిమిషాలు లేటు కావడం తో సంవత్సరం చదివిన చదువు బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుందని అన్నారు.తక్షణమే నిమిషం నిబంధనను ఎత్తివేయాలని లేనిపక్షంలో



రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ నాయకులు వదూద్, శివ, ముని పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఎంపిడిఓ జ్యోతిలక్ష్మిని సన్మాణించిన జర్నలిస్టులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నుండి సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలానికి బదిలీ అయిన ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిని మిర్యాలగూడ జర్నలిస్టులు బుధవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఆమెకు శాలువ కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ బదిలీ ఉద్యోగంలో ఉన్న వారికి సహజమని జర్నలిస్టులు అన్నారు. నూతన మండలంలో అందరి మన్ననలు పొందాలని వారన్నారు. జర్నలి స్టులు ఖాజా హామీదుద్దీన్, రంగా శ్రీనివాస్, ఎండి.అస్లాం, జివెంకన్న, రాంప్రసాద్, బొంగారాల మట్టయ్య, మంద సైదులు, మహేష్, నాగరాజు, అరుణ్ కుమార్, నాగేందర్ లున్నారు.



## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సినిమాను తిలకించిన వేముల హరిబాబు ఏర్పుల నాగరాజు నవీన్ కుమార్ గుంగురు అశోక్

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ఉన్న అభిమానంతో ఒక సోను ఉచితంగా ప్రజలకు చూపించి అభిమానం చాటుకున్న అభిమానులు**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 28... ప్రవీణ్ ఐపీఎస్ అనే సినిమా ఒక షో ను వైజయంతి థియేటర్ లో కొనుగోలు చేసి ఉచితంగా ప్రజలకు చూపించిన ఆర్ఎస్ అభిమానులు ఏముల హరి బాబు,ఎరుపుల నాగరాజు, కొమ్మగళ్ల నవీన్ కుమార్,గుంగురు అశోక్ షో ని మొత్తం థియేటర్ దగ్గర కొనుక్కుని ఆ యొక్క షో టికెట్స్ ని ప్రజల కు, విద్యార్థులకి, వివిధ పార్టీ నాయకులకు ఉచితంగా ఇచ్చి ప్రవీణ్ ఐపీఎస్ అనే సినిమా ని చూపించారు. ఈ సినిమా లోవిద్య ఎంత ముఖ్యం మో కష్టపడి చూవుకోని ఉన్నత స్థానం కి చేరుకోవాలనే విషయం అవగాహనా కోసమే అందరికి ఈ సినిమా ఉచితంగా చూపిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాళులర్పించారు.



## మనిషిని చీకటి నుండి వెలుగులోకి నడిపించే సాధనమే సైన్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 : నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులు అవుతారని గాంధీ గ్లోబల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి అన్నారు.వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి పాఠశాలలో దినోత్సవం సందర్భంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం సందర్భంగా ఆయన హాజరై వారికి సన్మానం కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను సైంటిస్టులుగా తయారు చేస్తున్నఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా వారిని ఈ సందర్భంగా సన్మానిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని కూడా వారు అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబశివుడు కళ్యాణి చైతన్య సంధ్య యూరాలజిస్ట్ వెంకట్ రెడ్డి ప్రిన్సిపల్ అనురాధ బిక్షపతి పడమటి మురళీధర్ రెడ్డి భీమిడి కవిత తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయ దుందుభి

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో ఇటీవల నిర్వహించిన డిగ్రీ I,III,V సేమ్ పరీక్ష ఫలితాలలో ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు విశ్వవిద్యాలయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగింది. ఎండి ఆసియా బిజడ్సి III సేమ్ (9.88), SK.అమీషా వి. సేమ్ బిజడ్సి ( 9.6), ఎస్ కె.ఆస్మా బి.కామ్ III సేమ్ (8.96), కె.సాయి తేజ బి.కామ్ I సేమ్ (8.64), ఎస్ కె.సఫియా బిజడ్సి I సెమ్(8.56) ,డి.అఖిల బి.కామ్ సెమ్ (8.3) ఎస్.అఖిల బి.కామ్ వి. సేమ్ (8.3),ఎం.డి.సమ్రీ న్ ఎంపిసిఎస్ (8.20) జిపిఎ పాయింట్స్ తో అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ జి. శ్రీనివాసులు తెలియజేసి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటోలు ప్రధానం చేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు జి. ధనుంజయ,జి. గిరిబాబు,ఇ.శ్రీశైలం ఆర్ ప్రణయ్,కుమార్,డి.గోపి దయాకర్ రెడ్డి పి. జయసుధ,వి.ఉషశ్రీ, కె. నరసింహ,పి.నరేందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం తదితరులు జరిగింది.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నాచారం, వార్తమిర్రర్, ఫిబ్రవరి 28 :మల్లాపూర్ డివిజన్ పరిధిలో కోటి 76 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని , అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను ,అధికారులను అదేశించారు. కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూనెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 1, 2, 3 లల్లో సీసీ రోడ్లు 120 లక్షల రూపాయలు. అశోక్ నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పనులు 9.80 లక్షల రూపాయలు. గోకుల్ నగర్ కాలనీలో, కమ్యూనిటీహాలు పెండింగ్ పనులు 46.50 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం సతీష్, కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ డిఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్లు బిక్షపతి, రామారావు, స్థానిక కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శివ స్వాములకు అన్నదానం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 28చౌటుప్పల మున్సిపాలి పరిధిలోని వలిగొండ రోడ్డులో నూతన శివాలయంలో లింగారెడ్డిగూడెం 01,వాడ్డు చెందిన ఊదరి రామచంద్రం కూతురు సమర శివదీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తనంతరం మాట్లాడుతూ శివదీక్ష స్వాములకు అన్నదానం చేయటము మాకు పూర్వజన్మకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సమర కుమారుడు జాయిన్ పృథ్వి గురు స్వాములు, జూలు శంకరయ్య, శ్రీమన్నారాయణ, కుక్కల నరసింహ, వీరమల్ల దాస్,శ్రీను వైన్స్ వేంకన్నా,సాయి సుందర్, జింక వెంకటేశం, విగ్నేష్, అర్చకులు సంతోష్ కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ,మాత శివ పాల్గొన్నారు...



## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో మాతృశ్రీ ప్రభంజనం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 28మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని గుండు నిఖిత ( బిఎస్సి ఎంపీ సి ఎస్) 10/10 ఎస్ జి పి ఏ సాధించగా మరో 40 మంది విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ ఎస్ జి పి ఏ సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



## కూరెళ్ళ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలనాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్న విద్యార్థులు

### 'పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజు విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ స్వపరిపాలనాదినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ఒక్క రోజు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించి వాటికి న్యాయం చేకూర్చారు. ఈ స్వపరిపాలనా కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా జి.అక్షత్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారిగా ఉప్పల తరుణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు గనగాని సత్తయ్య, బొడిగె బిక్షం, జోరుక మల్లేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనీ ఘనంగా నిర్వహించారు.



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ గార్డెన్లో వివాహనికి హాజరైన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ గార్డెన్లో ఆత్మీయ సోదరులు, బి.ఆర్.ఎస్ పార్టీ యువజన నాయకులు కొప్పుల నర్సిరెడ్డి(మూటకొండూర్ మండలం, కొండాపూర్ కి చెందిన)సోదరులు కొండల్ రెడ్డి, నిఖిత వివాహ వేడుకకు ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి హజరై నూతన వధూవరూలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కిరాణా దుకాణంలో చోరీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలకేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో మంగళవారం రాత్రి పైళ్ళ దామోదర్ రెడ్డి కిరాణా దుకాణం లో చోరీ .కిరాణా దుకాణం యాజమాని తెలిపిన ప్రకారం సుమారు అరవై వేల రూపాయల నగదును దొంగలు అపహరించినట్లు..... కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు....



## దంతపల్లి సత్తిరెడ్డి కూతురి వివాహనికి హాజరైన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 : బోగారం కేబీఆర్ కన్వెన్షన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల బిఆర్ఎస్ నాయకులు దంతపల్లి సత్తిరెడ్డి కూతురి వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , బొమ్మలరామారం పిఏసిఎస్ చైర్మన్ గూదె బాల నరసింహ , బొమ్మలరామారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ,కట్ట శ్రీకాంత్ , రాజి రెడ్డి , రామకృష్ణ ,బాలయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



## బోడిగే బిక్షపతి గౌడ్ కుమారుని వివాహనికి హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 : యాదాద్రి భువనగిరి జిల్లా మెత్కూర్ మండల కేంద్రంలోని సుమంగళి పంక్షన్ హల్ లో ఆత్మీయ బంధువు బొడిగే బిక్షపతి గౌడ్(మూటకొండూర్ మండలం, ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన) కుమారుడు సాయి సోని వివాహ వేడుకకు ఆత్మీయులు, నాయకులతో కలిసి హజరై, నూతన వధూవరూలనూ అశిర్వాదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ .



## భువనగిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సైన్స్ ఫేర్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం రోజున సైన్స్ ఫేర్ ఘనంగా నిర్వహించారు.ఈ సైన్స్ ఫేర్ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు . విద్యార్థులు తయారు చేసిన డయాలసిస్ యంత్రం, మైక్రోస్కోప్, సోలార్ ప్లాంట్, డైజెస్టివ్ సిస్టం, చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ మొదలగు ఎక్సిబిట్స్ స్రుజనాత్మకతను ప్రదర్శించారు. పిల్లల ప్రతిభకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్ అఖిల హర్షం వ్యక్తం చేశారు.



## బిఆర్ఎస్ పార్టీమీద ఏపార్టీలు ఎన్ని కుట్రలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుంది

### "బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్"

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో బుధవారం రోజు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్ మరియు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మరియు బిజెపి పార్టీ రెండు పార్టీలు ఒకటై కాంగ్రెస్ పార్టీకి 17 మంది కౌన్సిలర్ అభ్యర్థులు ఉన్నప్పటికీ చైర్మన్ సాధించుకొని వైస్ చైర్మన్ ను పోటీకి పెట్టకుండా మరియు బిజెపి పార్టీకి ఏడు మంది కౌన్సిలర్లు ఉన్నవారు వైస్ చైర్మన్ గా ఎన్ని కావటానికి సహకరించి గత అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ వార్డులలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చి కాంగ్రెస్ విజయం సాధించడానికి బిజెపి మద్దతు ఇచ్చినందుకు ప్రతిఫలంగా బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ యొక్క రుణం తీర్చుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రతి సభలలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఒకటే అని అసత్యపు ప్రచారం చేయడం ప్రజలందరూ చూస్తూ ఉన్నారు. కానీ బుధవారం రోజు భువనగిరి మున్సిపాలిటీలో జరిగిన కాంగ్రెస్ బిజెపి పొత్తును ప్రజలు ప్రత్యక్షంగా చూస్తూ ఉన్నారు. కాబట్టి భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ గమనించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మీద ఏ పార్టీలు కూడా ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మాజీ చైర్మన్ పెంట నరసింహ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , నాయకులు ఇట్టబోయిన గోపాల్ , ఇక్బాల్ చౌదరి, చేన్న మహేష్ పాల్గొనడం జరిగింది.



## యాదాద్రిలో ముదిరాజ్ భవన్ నిర్మాణ నిర్వహణ కమిటీ ఏర్పాటు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 : యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ముదిరాజ్ ముఖ్య పెద్దల సమావేశం జరగగా ఇట్టి సమావేశానికి హాజరైన లోకనబోయిన రమణ ముదిరాజ్ మాట్లాడుతూ పెద్దలు బండారి నారాయణ ముదిరాజు తమకు సంబంధించిన భూమిని అధికారికంగా ముదిరాజ్ సమాజానికీ ఇవ్వగా సమావేశం నిర్వహించుకోని బుధవారం రోజు "భవన నిర్మాణ నిర్వాహణ కమిటీని" మరియు అడ్ హక్ కమిటీని ఇట్టి సమావేశానికి హాజరైన ముదిరాజ్ లు 15 మంది తలా లక్ష రూపాయల చందా వేసుకొని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాగానే డొనేషన్లు సేకరించి త్వరలోనే భవన నిర్మాణ పనులు గుట్టలో చేపడుతామని అన్నారు.ఇట్టి భవన నిర్మాణ నిర్వహణ కమిటీ కన్వీనర్ గా బండారి నారాయణ ముదిరాజ్, కో కన్వీనర్ లుగా లోకనబోయిన రమణ ముదిరాజ్, పిట్టల నాగేష్ ముదిరాజ్, ఆకవరం క్రిష్ణ, తలారి శ్రీనివాస్, గోనమోని బాల్ రాజ్, లింగం నర్సింహ, చెన్న కేశవ మహేందర్, కొండ క్రిష్ణ, వంగపల్లి అరుణ్ కుమార్, అకునూరి నర్సింహ,ఎక్స్యూటివ్ మెంబెర్స్ గా పాముల అశోక్ ముదిరాజ్, జింకల వేణుగోపాల్, సొప్పరి యాదయ్య, కాల్వ రమేష్, రాగానమోని మల్లేశ్, బొమ్మకంటి లింగస్వామి, బొమ్మకంటి చంద్రబాబులు ఎంపికయ్యారని తెలిపారు.



## వనస్థలిపురం భాష్యం పాఠశాలలో శాస్త్ర వైజ్ఞాన ప్రదర్శన

ఎల్బీనగర్ 27 ఫిబ్రవరి వనస్థలిపురం భాష్యం పాఠశాలలో శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ స్టేషన్ ఏడుకొండలు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సై ఏడుకొండలు మాట్లాడుతూ ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనల కారణంగా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి అట్టి రంగాలలో వారిని ప్రోత్సహించవచ్చని గుర్తు చేశారు. విద్యార్థుల అభిరుచులకు విద్యాబోధన చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న భాష్యం విద్యాసంస్థల యజమాన్యాన్ని ఆయన అభినందించారు. భాష్యం విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జి అంకం రావు మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తామని ప్రతిభ కలిగిన విద్యార్థులు గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు. భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ కే .సుజాత మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శన ఎంతో అభినందనీయమని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం లిటిల్ ప్రిన్సిపల్ హేమ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పథకాలను యధావిధంగా కొనసాగించాలి

### జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ నాయకులు ఐటిపాముల విజయ్ కుమార్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిగత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేసిన చేనేత మిత్ర, చేనేతకు చేయూత, చేనేత బీమా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం యథావిధిగా కొనసాగించాలని జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి ఐటి పాముల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పథకాల అమలులో ప్రస్తుత ప్రభుత్వం తాత్సారం చేస్తోందని, ఇదే కొనసాగితే ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల కోడ్తో చేనేత కార్మికులకు నూలుపై ఇచ్చే 40 శాతం సబ్సిడీ నిలిపివేసి నేటికీ పునరుద్ధరించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ నాయకులు ఐటిపాముల విజయ్ కుమార్



## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అపాయింట్ మెంట్ డేట్ ప్రకటించ్చాలి

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం విస్తృతస్థాయి సమావేశం 2024 క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా బీసీ ఆర్టీసీ ఉద్యోగులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ని కలిసి ఆర్టీసీ ఉద్యోగులు గత పది సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న పలు విషయాలు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అపాయింట్ మెంట్ డేట్ మరియు 2013 బ్యాండ్ 2017%ఛ%2021 పీఆర్సీల అమలు నోచుకోక ఆర్టీసీ ఉద్యోగులు పడుతున్న అనేక ఇబ్బందులు ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.జాజుల శ్రీనివాస్ గౌడ్ స్పందించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రవాణా శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి గారిని కలుద్దాం అని అన్నారు. తర్వాత ప్రభుత్వం పరిష్కరానికి చర్యలు చెప్పట్టకపోతే తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం సహకారంతో ఉద్యమ కార్యచరణ రూపొందించి ఉద్యమ కార్యక్రమాలు మొదలు పెట్టి ప్రభుత్వాన్ని స్తంభింప చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి స్వామి కురుమ. బీసీ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కడారి వెంకటేష్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ.బీసీ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మధు. బీసీ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేశ్ గౌడ్. బీసీ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు



## రాయికల్ లో ఘనంగా టైలర్స్ డే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిది ఫిబ్రవరి 28

రాయికల్ పట్టణం లోని మేరు సంఘం లో టైలర్స్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా మేరు కులదైవ%శీ% శ్రీ శంకరదాశమయ్య పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సంఘ అభివృద్ధి కి అందరు సంహరించి, ఐక్యంగా ఉండాలని కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సింగు వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి కొట్టూరి రమేష్, సింగు నరేందర్,శాంతయ్యా, పెద్ద నర్సయ్య,సుదర్శన్, శివ, గంగా నర్సయ్య, సభ్యులు పాల్గొన్నారు.



## సాయి జీనియస్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28.

కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో సి.వి.రామన్ జయంతిని పునస్కరించుకొని ఘనంగా సైన్స్ డే నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ అనే ప్రయోగానికి 1930 సంవత్సరం నోబెల్ అవార్డు లభించింది. సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించడానికి 1987వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 28 సైన్స్ దినోత్సవంగా ప్రకటించింది. సి.వి. రామన్ యొక్క గొప్పతనాన్ని సాధించిన విజయాలను విద్యార్థులకు తెలియజేశారు, రాబోయే కాలంలో మీరు కూడా మంచి సైంటిస్టులుగా తయారు కావాలని పిల్లలకు సూచించారు.మరియు ఇట్టి సందర్భంగా సైన్స్ టీచర్లను సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి వైస్ ఎంపీపీ గా బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 28: (వార్తా మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల నూతన వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో మొత్తం 13 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా.. వైస్ ఎంపీపీ, టంగుటూరి ఎంపిటిసి ఇద్దరు మరణించగా, 11మంది ఎంపిటిసి లు ప్రస్తుతం ఉన్నారు. ఎన్నికకు తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. కొత్తపల్లి, కొండకల్ ఎంపిటిసి సభ్యులు ఇద్దరు హాజరు కాలేదు. మహాలింగాపురం ఎంపీటీసీ యాదగిరి వైస్ ఎంపీపీగా ప్రొద్దుటూరు గ్రామ ఎంపీటీసీ ప్రవళిక వెంకట్ రెడ్డిని ప్రతిపాదించారు. పర్వేద ఎంపీటీసీ వెంకట్ రెడ్డి వైస్ ఎంపీపీ గా ప్రవళికను బలపరిచారు. చేవెళ్ల డిఎల్ పిఓ సతీష్ చేతుల మీదుగా వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ ప్రవళికను జెడ్పీటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డికి మండల, మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎండిఓ వెంకయ్య గౌడ్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



## సామాజిక శాస్త్రవేత్తగా ఎదిగిన సైన్స్ విద్యార్థి ప్రొఫెసర్ సి. గణేష్

## ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్

## గణేష్ యూనివర్సిటీ సర్వీసు నుంచి పదవీ విరమణ

## ఘనంగా సన్మాన సభ

## ప్రొఫెసర్ గణేష్ సేవలను కొనియాడిన

## అధికారులు ప్రొఫెసర్సు, విద్యార్థులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 28... సైన్స్ విద్యార్థి నుంచి సామాజిక శాస్త్రవేత్తగా ప్రొఫెసర్ చింత గణేష్ ఎదిగారని, ప్రొఫెసర్ గణేష్ జీవితం విద్యార్థి లోకానికి ఎంతో ఆదర్శం, అనుసరణీయమని వక్తలు కొనియాడారు.బోధన, పరిశోధన, పరిపాలన రంగాల్లో 34 సంవత్సరాల పాటు పనిచేసి ప్రొఫెసర్ గా యూనివర్సిటీ సర్వీసు నుంచి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ప్రొఫెసర్ చింత గణేష్ ను ఘనంగా సన్మానించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 133 లో బుధవారం సోషియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సన్మాన సభను నిర్వహించారు. ఈ సభలో తొలుత ఓయూ సోషియాలజీ డిపార్ట్మెంట్ బి ఓ ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ పి .విష్ణుదేవ్, సెమినార్ కో డైరెక్టర్ డాక్టర్ బీనవేణి రామ్ షెఫర్డ్ లతోపాటు సోషియాలజీ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ చింతా గణేష్, పద్మ దంపతులను సన్మానించారు. ఓయూ అధికారులు ప్రొఫెసర్సు, రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు, వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ప్రొఫెసర్ గణేష్, పద్మ దంపతులను ఘనంగా సన్మానించారు. గజమాలలతో, పూలదండలతో, దేవుని విగ్రహాల పతిమలతో, వివిధ రకాల గిఫ్టులతో, పుష్పగుచ్చాలు- శాలువాలతో సన్మానించి తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు. సన్మాన సభకు హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ ఉత్తమ బోధనకు, నాణ్యమైన పరిశోధనలకు ప్రొఫెసర్ గణేష్ ఒక సింబల్ అని పేర్కొన్నారు. తన బోధన ద్వారా ఐఏఎస్ లను, ఐపీఎస్ లను, సివిల్ సర్వెంట్లను ఈ దేశానికి అందించిన ఘనత ప్రొఫెసర్ గణేష్ కే దక్కుతుందన్నారు. మంచికి, మానవత్వానికి మారుపేరుగా ఉన్న ప్రొఫెసర్ గణేష్ వేలాదిమంది విద్యార్థుల అభిమానాన్ని దక్కించుకున్నారన్నారు.ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాల్లో ఉండేలా తీర్చిదిద్దిన ప్రొఫెసర్ గణేష్ కు రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు మనస్ఫూర్తిగా గౌరవంతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా సామాజిక శాస్త్ర విభాగంలో ప్రొ..గణేష్ అందిస్తున్న సేవలను పలు రాష్ట్రాల యూనివర్సిటీ ప్రొఫెసర్లు కొనియాడారు. ఇక ముందు కూడా ప్రొఫెసర్ గణేష్ తన సేవలను సమాజానికి కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఏపీ సోషయాలజికల్ సొసైటీ అధ్యక్షులు ప్రొఫెసర్ నీలా రాములు , టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి, మాజీ ఇంచార్జ్ చైర్మన్ ప్రొఫెసర్ చింతా సాయిలు, అర్బన్ సెంటర్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, ఓయూ ఈసీ మెంబర్ ప్రొఫెసర్ అప్పారావు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ టి. శ్రీనివాసులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ శ్రీనివాస్,శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత,డాక్టర్ యశ్వంత్, వివిధ రాష్ట్రాల యూనివర్సిటీల నుంచి వచ్చిన ప్రొఫెసర్లు, క్రీడారంగం కోచ్ డాక్టర్ స్టాలిన్ నాగరాజు, డాక్టర్ బండి సాయన్న ఏపీ సెట్ మాజీ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మెంబర్ డాక్టర్ విద్యాసాగర్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, సోషియాలజీ రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు ఇంకా ఎంతోమంది వివిధ రంగాలకు చెందిన వారు పాల్గొన్నారు. వివిధ హోదాల్లో ప్రొఫెసర్ చింత గణేష్ ప్రస్తుతం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఉన్న ప్రొఫెసర్ గణేష్ ఇంతకుముందు ఓయూ పి జి ఆర్ ఆర్ సి డి ఈ డైరెక్టర్ గా, ఓయూ కాంపిటీటివ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ గా, ఓయూ బీసీ సెల్ డైరెక్టర్ గా, ఓయూ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ గా, టీఎస్ సెట్ కోఆర్డినేటర్ గా, ఓయూ సోషియాలజీ డిపార్ట్మెంట్ హెడ్ గా, బి ఓ ఎస్ చైర్మన్ గా, యుజిసి ఎస్ ఏ డిఆర్ఎస్ కోఆర్డినేటర్ గా ఇలా ఓయూ పరిపాలన పదవుల్లో ప్రొఫెసర్ గణేష్ పని చేశారు.

## అధికార అహంకారంతో సీఎం రేవంత్ రెడ్డి

## మాట్లాడుతున్నారు..బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 28... వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీట్ కూడా గెలువనివ్వమని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తే పరిణతి చెందని నాయకుడిలా కనిపిస్తుందని టిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు డా.. తుంగబాలు ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఓయూలో మాట్లా డుతూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డికి ఇంకా ప్రతిపక్ష పాత్రలో ఉన్నట్లే అనిపిస్తుందని,నువ్వు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రివా?లేకుంటే జ్యోతిష్కుడీవా ? రేవంత్ రెడ్డి ని తుంగబాలు ప్రశ్నించారు. రేవంత్ ౼ండ్డి ,నువ్వు ,నీ కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధపు హామీలతో అధి కారంలోకి వచ్చి,వాటిని తీర్చలేక ఇటువంటి అసంబద్ధ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతుంటే జనాలు నవ్వుతున్నారని చెప్పారు.వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి దేశం మొత్తం మీద యాభై సీట్లు రావడానికే సర్కస్ ఫీట్లు చేస్తుంటే, నువ్వు ఇక్కడజోకర్ పాత్ర పోషిస్తున్నావా ? అని తుంగ బాలు సీఎం రేవంత్ రెడ్డిని దుయ్యబట్టారు.2019 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన స్థానాలు 3. బీ ఆర్ఎస్ పార్టీ గెలిచిన స్థానాలు 9.ఇది గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.ఇప్పటికే మీ మాటలు నమ్మి ఓట్లు వేసి నష్టపోయిన తెలంగాణ ప్రజలు.అయ్యో మా కేసిఆర్ సార్ ను మోసం చేసి, రేవంత్ రెడ్డిని అధికారం లోకి వచ్చేలా చేశామే అని బాధపడుతున్నారని పేర్కొన్నారు. రైతు బంధు రాలేదని ,నీళ్ళు విడుదల చేయలేదని రైతులు,మా కడుపు కొట్టారని ఆటోవాలలు,మమ్మల్ని ప్రభుత్వము లో కలపలేదని ఆర్టీసి ఉద్యోగులు,ఎక్కడ మా నిరుద్యోగ భృతి అని నిరుద్యోగులు,కొత్త ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత, నెల నెల మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఎక్కడ అని తెలంగాణ మహిళలు కాంగ్రెసును నిగ్గదీసి అడుగుతున్నారని తెలిపారు.సీఎం కెసిఆర్ ఆనాడు రెండు ఎంపిలతోనే తెలంగాణా తెచ్చాడు.ఇపుడు రాష్ట్రంలో అధికారంలో లేకపాయిన తెలంగాణా గొంతును పార్లమెంట్లో బలంగా వినిపించాలంటే రెండెంకల ఎంపి సీట్లు బీఆర్ఎస్ పార్టీకే కట్టబెట్టాలని తెలంగాణ ప్రజలు భావిస్తున్నరని తుంగ బాలు ఉద్ఘాటించారు.కాంగ్రెస్ ను నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఆగమైతున్న తెలంగాణ ప్రజలు,పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకే ఓటేయాలని భావిస్తున్నారని తెలిపారు.



## పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ సమావేశం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28.మార్చి 3 వ తేదీన నిర్వహించే “పల్స్ పోలియో కార్యక్రమము”ను విజయవంతం చేయలని కోరుతు మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి సమావేశం ను నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంధి అంగన్వాడీలను సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయలని , మెడికల్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్స్ లకు సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. తిరుపతి, మెడికల్ ఆఫీసర్ డా. అనిల్, హెల్త్ సూపర్వైజర్ జి. దనుంజయ్, శానిటరీ ఇన్స్పెక్టర్ గజనంద్ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి లో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 28: (వార్తా మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను అధ్యక్షుడు శీలంకోటి శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ డే ను జరుపుకుంటారని, టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మ గౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు. కుటుంబ పోషణలో మనవంతుగా చేయూతనందిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న టైలరింగ్ చేసే ప్రతి ఒకరు వృత్తి పరంగా మరింత అభివృద్ధి చెందే విదంగా ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. మండల, మున్సిపల్ టైలరింగ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు జగన్, శివకుమార్, సతీష్, దేవరాజ్ ఉన్నారు.




## సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి కావాలి

## రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ..ఆర్. లింబాద్రి

## -ఓయూలో ముగిసిన సోషియాలజీ జాతీయ సదస్సు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 28... తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి నమూనా కావాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి పేర్కొన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో “ తెలంగాణ పునర్నిర్మాణము : ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్ “ అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు ఓయూ లో బుధవారం ముగిసింది . ఓయూ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 133 లో జరిగిన ముగింపు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఆర్ .లింబాద్రి మాట్లాడుతూగత పది ఏళ్ల తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగింది, ఇప్పుడు ఏం జరగాలి అనే అభివృద్ధి దృక్పదాలపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నందుకు సోషియాలజీ డిపార్ట్మెంట్ ను ఆయన అభినందించారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరెందుకు తగిన కృషి జరగాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి దృక్పథాలలో అనేక నమూనాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో అనగారిన వెనుకబడిన వర్గాల తో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి, దళిత –గిరిజన అభివృద్ధి మొదలైన అంశాలు చూడాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు డిగ్రీ పట్టాలు పుచ్చుకోవడమే కాదు ఉపాధి పొందడానికి తగిన నైపుణ్యాలను కూడా పెంచుకోవాలని సూచించారు. ఉన్నత విద్యలో జాతీయ సగటు ను దాటి తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం ఉందని అయితే విద్య లో నాణ్యత ఎంతో ముఖ్యమన్నారు. ప్రఖ్యాత విద్యాసంస్థలు ఐఐటి, ఎన్ఐటి లాంటి లో కూడా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకొని ఆయా విద్యాసంస్థల్లో వారికి తగిన కౌన్సిలింగ్ ఇస్తూ వారిని విద్యలో ముందుకు సాగేందుకు తగిన ప్రోత్సాహాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువత జనాభా రాష్ట్రానికే కాకుండా దేశానికి ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని ఈ యువతను సరైన మార్గంలో పెట్టేందుకు కృషి జరగాలన్నారు. ముగింపు సదస్సుకు గౌరవ అతిథిగా హాజరైన ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ సి డైరెక్టర్ ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పునర్ నిర్మాణము లో సుస్థిరమైన అభివృద్ధి ఎంతో కీలకమైంది అన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను పరిశోధనలు చేసేందుకు గాను ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఆర్థిక సహాయం అందిస్తూ ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. జాతీయ సదస్సు డైరెక్టర్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. గణేష్ మాట్లాడుతూ పాలసీ నిర్ణయాలలో ఇప్పటివరకు అధికారులు, రాజకీయ నాయకులు మాత్రమే భాగస్వాములుఅవుతున్నారని అయితే ఇందులో అకాడమీషన్స్ ను కూడా భాగస్వాములను చేస్తే అభివృద్ధి ప్రణాళికలు సమర్థవంతంగా తయారు చేయవచ్చు అన్నారు. తమ ఉద్దేశం తెలంగాణ సమాజం అభివృద్ధి కావాలన్నదేనని అందుకే మూడు రోజుల జాతీయ సదస్సు నిర్వహించామని వివరించారు. సదస్సులో పరిశోధన పత్రాలు, డిబేట్స్ డిస్కషన్ అన్నింటినీ క్రోడీకరించి తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఒక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె. అర్జున్ రావు, సోషియాలజీ బి ఓ ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ పి .విష్ణుదేవ్, జాతీయ సదస్సు కో డైరెక్టర్ డాక్టర్ బీనవేణి రామ్ షెఫర్డ్, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన ప్రొఫెసర్లు , రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భువనగిరి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన

## పొతంశెట్టి వెంకటేశ్వర్లు కి శుభాకాంక్షలు తెలిపిన

## ఆత్మకూరు మండల కాంగ్రెసు పార్టీ నాయకులు

### “ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### ఆశీస్సులతో పొతంశెట్టి వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నిక”

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున భువనగిరి మున్సిపాలిటీలో కౌన్సిలర్లు మెజార్టీ సభ్యులు కాంగ్రెసు పార్టీ అభ్యర్థి 11వ వార్డు కౌన్సిలర్ పొతంశెట్టీ వెంకటేశ్వర్లుకు అనుకూలంగా ఓట్లను వేయించి గెలుపును సునాయాసంగా ప్రజలకు అందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెల్పుతూ.. ఈ గెలుపు సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కి ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలియజేసినవారిలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్ధులు గౌడ్, జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తా, ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,వైస్ ఎంపిపి బాషబోయిన పద్మ పాపయ్య యాదవ్,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేషం గౌడ్,మాజీ ఎంపిటిసిలు కందడి అనంత రెడ్డి, కట్టేకోల హన్మంత్ గౌడ్,సీనియర్ నాయకుడు తుమ్మల నర్సిరెడ్డి,నాయకులు దొంతరబోయిన భాస్కర్, మురారిశెట్టి మల్లేశం గుప్తా, మురారిశెట్టి వెంకటేశ్వర్లు గుప్తా,తొండల అనిల్, చిత్తర్ల అనిల్,లోడి రాజు తదితరులు తెలిపారు.

# మీడియా ప్రతినిధులకు వన దేవతల దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయి

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**జాతర నిర్వహణ తో ఎంతో అనుభవం వచ్చింది**

**జాతర కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల**

**తెలియజేసిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు**



ములుగు, ఫిబ్రవరి 28, వార్త మిర్రర్ బుదవారం బండారుపల్లి గిరిజన భవన్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ శబరిష్ తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మీడియా ప్రతినిధుల కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జాతర కోసం ఈ ప్రాంత బిడ్డలుగా శ్రీ సమ్మక్క సారమ్మ వనదేవతల కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి తెలియజేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. జాతర నిర్వహణ నిరంతరం బయట ప్రపంచానికి తెలియజేసిన పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అమ్మవాళ్ళ దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మొదటిసారిగా జాతర నిర్ణయాధికారంతో నిర్వహించడం జరిగిందని దీని ద్వారా ఎంతో అనుభవం వచ్చిందని అన్నారు. జాతరలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయడం జరిగిందని ప్రతి ఒక్కరి అనుభవాల అనుసారం పుస్తక రూపంలో పొందుపరిచి లోపాలను పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే మొట్టమొదటిసారిగా యుద్ధ ప్రాతిపాదికన పనులు ప్రారంభించడం జరిగిందని ఊహించిన దానికంటే భక్తుల సంఖ్య పెరిగిందని అయినప్పటికీ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మీడియా ప్రతినిధులు జాతర విషయంలో ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించాలో జాతరలో జరిగిన లోపాలను అనుభవాలను సూచనలను సలహాలను అందించాలని అందరి సూచనల సలహాల ప్రకారం మేడారం జాతరను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. జాతర నిర్వహణ త్రిసభ్య కమిటీ (




మంత్రి,కలెక్టర్,ఎస్పీ) మాదిరిగా నిర్వహించడం జరిగిందని అన్నారు. జాతర ముగిసిన అనంతరం వనదేవతలను వన ప్రవేశం చేసే సమయంలో చిరుజల్లులతో అమ్మవారి దీవెనలకు సంకేతంగా రావడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసిందని అమ్మవార్ల దీవెనలు అందరికీ ఉంటాయని అన్నారు.ములుగు కేంద్రంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి గిరిజన యూనివర్సిటీ తరగతులు జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్లు ప్రారంభించడం జరుగుతుందని గోదావరి నది జనాలు రామప్ప సరస్సు నుంచి లక్నవరం సరస్సులోకి మళ్లించే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర ముందు నుంచి జాతర ముగిసే వరకు మేడారం ప్రాంతం భక్తులతో కళకళలాడిందని అధికారుల అంచనాలకు మించి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారంటే జాతర గూర్చి మీడియా విస్తృత ప్రచారం ద్వారానే సాధ్యం అయిందని , కవరేజ్ విషయంలో మీడియా ప్రతినిధులకు అసౌకర్యం కలకూడదని ప్రత్యేకంగా మీడియా పాయింట్ ను సైతం నిర్మించామని అన్నారు. జాతర విజయవంతంలో కీలకపాత్ర పోషించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతర విజయవంతం అవడంలో మీడియా అత్యంత కీలక పాత్ర పోషించిందని అన్నారు. జాతర నిర్వహణలో నిరంతరం మంత్రి సహకారం అందించడం జరిగిందని వారు పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం పోలీస్ అధికారులు అర్థవంతంగా విధులు నిర్వర్తించడం జరిగిందని అన్నారు. గత జాతరతో పోలిస్తే ఈ జాతరను ఎలాంటి రోడ్ ప్రమాదాలు జరగకుండా చూసుకుందామని మూల మలుపులు యూ టర్న్ వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ , దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండి రఫీక్ డి.ఎస్.పి రవీందర్, తాహసిల్దార్ విజయభాస్కర్, రవీందర్, జిల్లా మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## రాయికల్ మండలంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 28 రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఆదర్శ పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సర్ సివి రామన్ జాతీయ సైన్స్ దినోత్సవం ను పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ ఫెయిర్ మరియు గణిత నమూనాలను ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల నమూనాలను ప్రదర్శించి సైన్స్ పట్ల ఉన్న ఆసక్తిని ప్రదర్శించారు. వివిధ రకాల సైన్స్ పటాలను రంగురంగుల కలర్స్ తో నేలపై గీసి ప్రదర్శించడం జరిగింది. అనంతరం విద్యార్థి క్విజ్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ప్రగతిలో ఘనంగా మెగా సైన్స్ ఫేర్రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయికల్ ఎమ్మార్వో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు విచ్చేసి సైన్స్ ఫేర్ ఎగ్జిబిషను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్ ను వీక్షించి, చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి అద్భుతమైన ప్రాజెక్టు లను రూపొందించారని, విద్యార్థులను చూస్తూ ఉంటే బాల శాస్త్రవేత్తలుగా కనిపిస్తున్నారని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే ఇలాంటి కొత్త కొత్త ఆలోచనలు చేయడం, చాలా బాగుందని అన్నారు. విద్యార్థులు రూపొందించిన ఏటీఎం, రోబో, అగ్నిపర్వత విస్ఫోటనం, కిడ్నీ, చంద్రయాన్ వర్కింగ్ మోడల్, సూర్య కుటుంబం, రక్త ప్రసరణ, మినీ ఎయిర్ కూలర్, దాదాపు 170 కి పైగా వర్కింగ్ మోడల్స్ చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ జయశ్రీ, అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపన మహోత్సవంకు దాతల వితరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ముదిరాజుల ఆరాధ్య కుల దైవం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ మహోత్సవానికి ముదిరాజ్ సంఘం నాయకుల కోరిక మేరకు స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి 50,116 రూ.లుబీ పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి 51,116 రు.లుబీ మరియు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ 50,116 రూ.లు వితరణ చేయడం జరిగింది. వారికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని పెద్దమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ మహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని, ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు కోరారు .ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు తవిటి రాములు, సభ్యులు బండారు కనకయ్య, సత్యనారాయణ, ఉగ్గె నరేష్, గూడపూరి స్వామి,పొన్నబోయిన మహేష్, తవిటి వెంకటేశ్వర్లు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## భగీరథ జన కల్యాణ్ రథయాత్ర ముగింపు బహిరంగ సభకు బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న 'భగీరథ జన కళ్యాణ్ రత యాత్ర' ముగింపు బహిరంగ సభకు శంషాబాద్ విమానాశ్రయం నుండి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో బయలుదేరిన రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్ బి ఆంజనేయులు సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యంసగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమార స్వామి సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాండ్ల శ్రవంతి సగర, అతినారపు విజయలక్ష్మి సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవిసగర, గౌరవాధ్యక్షులు అస్కని వెంకటస్వామి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటరాములు సగర, యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి రవి సగర, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ సగర, వరంగల్ జిల్లా మహిళా కోశాధికారి రుద్రమదేవి సగర, రఘు సగర, అతినారపు యాదయ్య సగర, మల్లికార్జున్ సగర తదితరులు.

## బిసి అణగారిన వర్గాలు ఆర్థికంగా లేకపోవడం వల్లనే రాజకీయ అవకాశాలు కోల్పోతున్నాము

### మార్చ్2న హైద్రాబాద్లో బీసీ,అణగారిన వర్గాల ఆత్మగౌరవ సదస్సు

### దాసు సురేశ్ - అధ్యక్షులుబీ బీసీ రాజ్యాధికార సమితి



హైదరాబాద్ వార్తా మిర్రర్ ప్రతినిధిప్రస్తుత రాజకీయాల్లో సామాజిక న్యాయం క్రమంగా కనుమరుగవుతున్నదనీ, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఆర్థికంగా బలంగా లేకపోవడంతో రాజకీయాల్లో అవకాశాలకు ఆమడ దూరంలో నెట్టివేయబడుతున్నాయని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు..సామాజిక న్యాయం వివిధ పార్టీల విధానాల్లో, మేనిఫెస్టోలలో ప్రచురితమవుతున్నా దానిని అమలు విషయంలో మాత్రం పార్టీలకు చిత్తశుద్ధి కరువవుతుందని పేర్కొన్నారు .. ఈ దరిమిలా బీసీ అణగారిన వర్గాల "ఆత్మగౌరవ సదస్సును" మార్చి 2వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా నిర్వహించనున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..సామాజిక మార్పు కోసం తెలంగాణ ప్రజలు ఎంచుకున్న ప్రభుత్వంలో సబ్బండ వర్గాలు ఏ విధమైన పరిపాలనను కోరుకుంటున్నాయో స్వయంగా తెలియజెప్పడానికి వివిధ రాజకీయ పార్టీల బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రతినిధులు, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, న్యాయ వ్యవస్థలోని ప్రముఖులు, జర్నలిస్టులు విద్యార్థి, ఉద్యమ ,కార్మిక మహిళా నాయకులు, వివిధ కులసంఘాల నాయకులు ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెలుబుచ్చనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకులు నేతృత్వం వహించనున్నారని దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం లోని ప్రాథమిక పాఠశాల ఉరుమడ్ల పాఠశాల విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి కృష్ణమూర్తి , ఉపాధ్యాయులు ,బి యాదయ్య, వి రామ్మూర్తి పాల్గొన్నారు.



## విప్ తోనే నియోజకవర్గం అభివృద్ధి ఆరంభం


వార్త మిర్రర్ కోరుట్ల ప్రతినిధి ఫిబ్రవరి28:ప్రజా నాయకుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరువతోనే ఉమ్మడి మండలానికి గెలిచినా 3 మాసలలోపే 4కోట్ల 88లక్షల 70వేయిలు నిధులు మంజూరు.ప్రభుత్వ విప్ ప్రజా సేవకునికి ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల కృతజ్ఞతలు.ఈరోజు మేడిపల్లి మండలకేంద్రంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి మరియు భీమరం మండల అధ్యక్షుడు ఎన్ఆర్ఐ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూవేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గెలిచిన మూడు మాసల లోపే ఉమ్మడి మేడిపల్లి మండలం కు నాలుగు కోట్ల 88 లక్షల 70 వేల రూపాయలను మంజూరు చేసి మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం జరిగింది అని కొనియాడారు.ఇంతకు ముందు ఉన్న ఎమ్మెల్యే పాలనలో అందుబాటులో లేకపోవడంతో పాటు అభివృద్ధి విషయంలో మన నియోజకవర్గంపై వివక్ష చూపడం జరిగింది. ఇప్పుడు వచ్చిన మన నాయకుడు ప్రజాలకు అందుబాటులో ఉంటూ , సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారు అని తెలిపారు. ఇలాంటి నాయకుడుని ఎన్నుకోవడం ప్రజల గొప్పదనం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీ హామీలను ఏర్పడిన 48 గంటలలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు ఇంక రెండు హామీలను నిన్నటి రోజు గృహజ్యోతి 200యూనిట్స్ ఉచిత విద్యుత్ , గ్యాస్ బండ 500 రూపాయలకు అమలు చేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తుంది. కావున ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి భారీ మెజార్టీని ఇవ్వగలరని కోరారు..ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి మల్లేశం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని గంగారెడ్డి, అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, బిసి సెల్ అధ్యక్షుడు మాదం వినోద్, బీసీ సేల్ ప్రధాన కార్యదర్శి మర్రిపెల్లి స్వామి గౌడ్ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కొండ్రా గంగాధర్, ఉరుమడ్ల నర్సయ్య, ఎండి యూసఫ్, చెక్కపల్లి శంకర్,నేరళ్ల సత్తయ్య,వడ్డే రాంరెడ్డి, కమ్మరి లక్ష్మీ నరసయ్య, జిల్లా రమేష్, ఎడ్ల లక్ష్మి నర్సయ్య, గౌరీ దశరథం, ఏనుగు రాఘవరెడ్డి, చెక్కపల్లి సంజీవ్, కల్వకోట రమేష్ హరీష్, మార్గం నవీన్ పటేల్, రాము తదితరులు పాల్గొన్నారు..



## మృతుడు ఎలిమినేటి స్వామి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రనికి చెందిన ఎలిమినేటి స్వామి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మంగళవారం రోజున సాయంత్రం మృతి చెందడం జరిగింది. స్వామి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందించడం జరిగింది. దురదృష్టవశాత్తు స్వామి మృతి చెందడం జరిగింది. తక్షణ సహాయం కింద ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో 5000 రూపాయలను కాంగ్రెస్ పార్టీ పక్షాన స్వామి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. స్వామి ఇద్దరు పిల్లలకు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతాగని మల్లేష్,రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి,కాంగ్రెస్ నాయకులు దొంతర పోయిన భాస్కర్,చిత్తర్ల అనిల్, ఎలగందుల శ్రీనివాస్, ఎలగందుల సైదులు,కోరే కనకయ్య,కోరే మల్లేశం ,కోరే యాదయ్య, దొంతర పోయిన మురళి కృష్ణ,మోలుగు ఉపేందర్,వెల్మకన్య సత్యనారాయణ, ఎలిమినేటి నరసింహ, సురేష్, వెల్మకన్య మచ్చ గిరి, సురేంద్ర చారి,ఎలిమినేటి సత్తయ్య, రాజమల్లు, సాయి తదితరులు పాల్గొన్నారు.





## శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

చిట్యాల వార్తా మిర్రర్ :చిట్యాల మండలం వట్టిమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు లోకాస్ట్ నోకాస్ట్ తో తయారు చేసిన వివిధ ప్రయోగాలను ప్రదర్శించారు. అలాగే ఈ సందర్భం పురస్కరించుకొని భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు మహేశ్వరం నీరజ సైన్స్ క్విజ్ నిర్వహించారు. విద్యార్థులకు వైజ్ఞానిక రంగంలోని వివిధ అంశాల పై ఉపన్యాస పోటీ నిర్వహించారు. అలాగే విద్యార్థులతో సామాజిక రుగ్మతలకు చెందిన స్కిట్స్ నిర్వహించి ఆలోచింపజేశారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు ఎన్. యాదయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని, సి. వి రామన్ 200 రూపాయలతోనే ఆనాడు పరికరాలు సమకూర్చుకొని ప్రయోగాలు చేసి, భారతదేశం గర్వపడేలా సైన్స్ రంగంలో నోబెల్ బహుమతి సాధించాడని , విద్యార్థులు సివి రామన్ లాగా పట్టుదలతో కృషి చేసి తాము ఎంచుకున్న రంగంలో మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ కుమారి, నర్సింహ, పెరుమాళ్ళ ఆనంద్, సూర్య ప్రకాష్, పొట్టబత్తుల రామకృష్ణ , బి.ఆర్ రాజు, శీలం మధుసూదన్ , విద్యార్థులు జోగు శ్రీజ , సిరిపంగి సిద్దు, గుత్తా పౌర్ణమి , కొంపెల్లి భార్గవి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, శాస్త్రజ్ఞులుగా ఎదగాలి లి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ,ఫిబ్రవరి :-28 (వార్త మిర్రర్) నేషనల్ సైన్స్ డే సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్, డౌహిల్ హైస్కూల్లో పాఠశాల వారు సైన్స్ వేర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని పాఠశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ లో ఏర్పాటుచేసిన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియబరుస్తు , వారి లోని ప్రతిభని గుర్తించే విధంగా ఇలాంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన స్కూల్స్ యాజమాన్యాలను అభినందించారు . అలాగే నేను నా మిర్యాలగూడ నినాదాలతో ఘన స్వాగతం పలికిన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.. ప్రతిఒక్కరం నాది మిర్యాలగూడ అని గర్వంగా చెప్పుకునే విధంగా మనం అందరం కలసి అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్, కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క నిమిషం.. ఇంటర్ పరీక్షల విద్యార్థులకు శాపంగా మారింది పరీక్ష రాయలేకపోయినా ముగ్గురు విద్యార్థులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28:- (వార్త మిర్రర్) ఇంటర్మీడియట్ పరీక్షలు మిర్యాలగూడ పట్టణంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం లాంగ్వేజ్ 2 పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. మిర్యాలగూడ లో 7 పరీక్షా కేంద్రాలు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్చి రోడ్డు లో గల కేఎల్ఎన్. జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత (కెఎల్ఎన్ బాలికల) కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, టాకా రోడ్డులో గల శ్రీ గౌతమి జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ రోడ్డులో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (పాత వాసవి కళాశాల భవనం) పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయగా ప్రతి పరీక్ష కేంద్రంలో సుమారు 250 నుంచి 300 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రానికి 340 మంది విద్యార్థులను కేటాయించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలో అనుమతించమనే ఇంటర్ బోర్డు నిబంధన విద్యార్థులకు శాపంగా మారిందని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఒక నిమిషం నిబంధనతో ముగ్గురు విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. ఇంటర్ బోర్డు నిబంధనలతో పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించకపోవడంతో విద్యార్థులు ఏడ్చుకుంటూ వెనుక తిరిగారు. ఒక్క నిమిషం నిబంధనను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఇది ఇలా ఉండగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్లను అమలు చేశారు. అదేవిధంగా పరీక్ష జరిగే సమయంలో పట్టణంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేయించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించకపోవడంతో ప్రతి విద్యార్థికి తనిఖీ చేసి కేంద్రంలోకి పంపారు.



## వైజ్ఞానిక దినోత్సవ సందర్భంగా ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సి . వి రమణ చిత్రపటానికి పూలమాల

చిట్యాల వార్తా మిర్రర్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల నందు జాతీయ వైజ్ఞానిక దినోత్సవ సందర్భంగా ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సి . వి రమణ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే .కరుణాకర్ రెడ్డి , నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక వైద్యాధికారి , తహశీల్దార్ పాల్గొన్నారు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు శ్రీమతి బి. మధుమతి , వై. రాధిక, ఏ.పద్మజ , పి.వనజ విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి సంధాన కర్త లుగా రేవతి ఇందిర ,కవిత ,రవీందర్, సైదులు,శైలజ ,మంజుల ,విద్య,శ్రీను మరియు తిరుమల వ్యవహరించారు



## కూలీలా సంఖ్య పెంచాలి

మందమర్రి ఫిబ్రవరి 28: వార్త మిర్రర్ ప్రతినిధి : ఉపాధి హామీ పనులలో కూలీలా సంఖ్య పెంచాలని అడిషనల్ డిఆర్డిఓ దత్తా రావు, మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ లు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం వారంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులలో ఆలసత్వం వహించవద్దన్నారు. అదేవిధంగా నర్సరీల పర్యవేక్షణకు సంబంధించి సిబ్బందికి తగు సలహాలు సూచనలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బి బీరయ్య, సిబ్బంది రజియా,మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు చిన్నప్పటినుంచి ఓ లక్ష్యం పెట్టుకొని చదవాలి చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ శరణ్య రెడ్డి

చౌటుప్పల్ , ఫిబ్రవరి 28( వార్త మిర్రర్ )

విద్యార్థులు చిన్నప్పటినుంచే ఓ లక్ష్యంతో చదవాలని దీప్తి స్కూల్ యజమాన్యం చైర్మన్ శ్రీనివాస్, శరణ్య రెడ్డి అన్నారు. గురువారం సివి రామన్ కనుగొన్నటువంటి రామన్ ఎఫెక్ట్ ని జాతీయ సైన్స్ దినోత్సవం గా పాఠశాలలో సైన్స్ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రకరకాల ప్రాజెక్టులు నిర్వహించారు. అనంతరం యజమాన్యం మాట్లాడుతూ పిల్లలను అన్నిరంగంలో ప్రోత్సాహపరచడానికి దీప్తి హై స్కూల్ ముందుంటుందని తెలిపారు. విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో విద్యార్థుల మెదడు చురుగ్గా పనిచేస్తుందని అన్నారు. కావున విద్యాతో పాటు పలు కార్యక్రమాలు చేపిస్తానే ఉత్సాహంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో దీప్తి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అక్షిత, స్ఫూర్తి, వర్షిత, తనుశ్రీ, సంయుక్త, అనూష, సింధు, పల్లవి, నాన్సీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## పూదరి హరీష్ కు జర్నలిజం ఎంఫిల్ లో గోల్డ్ మెడల్

మందమర్రి ఫిబ్రవరి 28: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలానికి చెందిన పరిశోధక విద్యార్థి పూదరి హరీష్ కుమార్ జర్నలిజం శాఖలో ఎంఫిల్ పరిశోధనకు గాను గోల్డ్ మెడల్ అందుకున్నారు. రవీంద్ర భారతి వేదికగా తెలుగు యూనివర్సిటీ నిర్వహించిన 16వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరాజన్, తెలుగుయూనివర్సిటీ విసి ఆచార్య తంగెడ కిషన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ గారి చేతుల మీదుగా హరీష్ స్వర్ణ పథకం అందుకున్నాడు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజా సంబంధ ప్రచార ప్రభావం,తెలంగాణ రాష్ట్ర అధ్యయనం అనే అంశం పై చేసిన పరిశోధనకు గాను 2016-17 బ్యాచ్ ఎంఫిల్ పట్టా, గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. ఈ సందర్బంగా గోల్డ్ మెడల్ విజేత, పరిశోధక విద్యార్థి హరీష్ మాట్లాడుతూ, పరిశోధనకు ప్రోత్సహించిన జర్నలిజం శాఖ ప్రొఫెసర్లకు, అలాగే వీసీ, రిజిస్ట్రార్, ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపాడు.



## విద్యార్థులు ఒత్తిడికి లోను కావద్దు ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ దేశి రెడ్డి వెంకట్ రెడ్డి

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 28యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక,పహిల్వాన్ పురం గ్రామాలలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున దేశి రెడ్డి వెంకట్ రెడ్డి విద్యార్థులు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వారికి ఉచితంగా సలహాలు సూచనలు పాటించవలసిన నియమాల గురించి వారికి వివరించడం జరిగింది.పరీక్ష సమయంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడి,స్ట్రెస్ కు గురి కాకుండాతీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం వారు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందజేయడం జరిగింది.మనం వచ్చింది వచ్చి పోవడానికి కాదు ఏదైనా ఇచ్చి పోవడానికి అని తెలియజేసిన ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంప నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నల్లగొండ ఇంచార్జ్ నూనె సుదర్శన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్లరేపాకప్రధానోపాధ్యాయులు గంగ దారి బిక్షపతి,ఉపాధ్యాయులు ధనలక్ష్మి,వరమ్మ, పహిల్వాన్ పురం ఉపాధ్యాయులు గురు ప్రసాద్,కృష్ణమూర్తి, విమల, అండాలు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## వరిపంటను పరిశీలించిన ఏఈఓ మనీషా

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో బుధవారం రోజున బొబ్బల ఇంద్రారెడ్డికి చెందిన వరిపంటను ఆత్మకూరు(ఎం)క్లస్టర్ ఏఈఓ సిహెచ్ మనీషా పరిశీలించారు. రైతులకు కలిగిన పలు సందేహాలను ఆమె నివృత్తి చేసారు.వీరివెంటా రైతులు కోల భాగ్యమ్మ అంజయ్య గౌడ్,కొమిరెల్లి లింగమ్మ, తోల్పునూరి భారతమ్మ, నోముల రవిందర్ రెడ్డి, కొమిరెల్లి మల్లారెడ్డి,నోముల రాంరెడ్డి తదితర రైతులు ఉన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

చిట్యాల వార్తా మిర్రర్:నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం నాడు ఘనంగా జరిగింది. పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలను తయారు చేశారు. తయారుచేసిన పరికరాలను పాఠశాల ఆవ రణలో ప్రదర్శనకు ఉంచారు. పాఠశాల తల్లిదండ్రులు, ఇతరులు ప్రదర్శనను తిలకించారు. ఆధునిక ప్రపంచీకరణలో సైన్స్ పాత్ర ప్రముఖమైనదని, విద్యార్థులు చిన్నప్పటినుండే సైన్స్ విజ్ఞానాన్ని అందుపుచ్చుకునే ప్రయత్నాలు చేయాలని పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్ విద్యార్థులకు సూచించారు. విజ్ఞానవంతమైన సైన్స్ ప్రయోగాలను తయారుచేసిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, డైరెక్టర్ బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం నమ్ముల ఆనంద్ కుమార్, బత్తుల కన్నయ్య, పెద్ది పద్మ, షమీమున్నిసా బేగం, యాకారి యాదయ్య, ఎస్ జ్యోతి, స్వాతి, సుధారాణి, ధనలక్ష్మి, రమాదేవి, జుబేదా, ఆసియా, మౌనిక, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకూడదు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్

మందమర్రి ఫిబ్రవరి 28: వార్త మిర్రర్ ప్రతినిధి విద్యార్థులు పరీక్ష సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా చదువు పై దృష్టి సారించి,మంచి ఉత్తీర్ణత సాధించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ సూచించారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ లకు ఆయన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, జామెట్రీ బాక్సులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశ పెట్టె సంక్షేమ పథకాలు ప్రతి విద్యార్థికి అందుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎల్పుల కిరణ్ కుమార్, ఒరుగంటి సురేందర్, సాయి, శ్రీకాంత్, ప్రసాద్, వెంకటేష్, అష్రాఫ్, నరేష్, లక్ష్మణ్ లు పాల్గొన్నారు.



## విద్యార్థులు చిన్నప్పటినుంచి ఓ లక్ష్యం పెట్టుకొని చదవాలి చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ శరణ్య రెడ్డి

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 28 విద్యార్థులు చిన్నప్పటినుంచే ఓ లక్ష్యంతో చదవాలని దీప్తి స్కూల్ యజమాన్యం చైర్మన్ శ్రీనివాస్, శరణ్య రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని గురువారం రోజున సివి రామన్ కనుగొన్నటువంటి రామన్ ఎఫెక్ట్ ని జాతీయ సైన్స్ దినోత్సవం గా పాఠశాలలో సైన్స్ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రకరకాల ప్రాజెక్టులు నిర్వహించారు. అనంతరం యజమాన్యం మాట్లాడుతూ పిల్లలను అన్నిరంగంలో ప్రోత్సాహపరచడానికి దీప్తి హై స్కూల్ ముందుంటుందని తెలిపారు. విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో విద్యార్థుల మెదడు చురుగ్గా పనిచేస్తుందని అన్నారు. కావున విద్యాతో పాటు పలు కార్యక్రమాలు చేపిస్తానే ఉత్సాహంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో దీప్తి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అక్షిత, స్ఫూర్తి, వర్షిత, తనుశ్రీ, సంయుక్త, అనూష, సింధు, పల్లవి, నాన్సీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెంపు

మందమర్రి ఫిబ్రవరి 28: వార్త మిర్రర్ ప్రతినిధి వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్, పట్టణ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్ లు తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి,విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.ఏడాదికి ఒకసారి కాకుండా ప్రతి మూడు నెలలకు ఒక్కసారైనా పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు 60మంది విద్యార్థులు తమ ఆవిష్కరణలు ప్రదర్శించగా, పలు ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం ఎం రాజు, ఏజెడ్ఏసి శివ కోటేశ్వరరావు లు పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎర్ర సంపత్, సి బ్యాచ్ రవి,ప్రైమరీ ఇంచార్జ్ సునీత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలులో భాగంగా మరో 2గ్యారంటీల అమలుతో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మిర్యాలగూడ, ఫిబ్రవరి 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించిన సందర్భంగా సిఎం ఎ.రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాలాభిషేకం చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర నెలల్లోనే 4 పథకాలను అమలు చేసిందని ఖచ్చితంగా ఇచ్చిన హామీ ప్రకారం రానున్న రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత ఇప్పుడే ప్రజా పాలన ప్రారంభమైంది ప్రజల ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. ప్రజల బాగోగుల కోసమే నిరంతరం పరితపించే నాయకుడు ముఖ్యమంత్రిగా రావడం తెలంగాణ ప్రజల అదృష్టమని గత ప్రభుత్వంలో సిఎంని కలవాలంటే మంత్రులకే వీలుపడేది కాదని ఆయన ఫామ్ హౌస్ లోనే ఉండి పరిపాలన సాగించే వారని కానీ ఇప్పుడు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి రాబోయే రోజుల్లో వారు మేనిఫెస్టోలో పెట్టినటువంటి పథకాలను కాకుండా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో స్కీములకు వారు రూపకల్పన చేస్తారని వారు పేద ప్రజల కోసం ప్రజల నుండి పుట్టిన నాయకుడిని అలాంటి వారి పాలనలో నన్ను కూడా ఒక భాగస్వామిని చేసినందుకు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ నేను ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా కంటక ప్రజా వ్యతిరేక పాలనకు ముగింపు జరిగి ఇప్పుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన ప్రారంభమై దాదాపుగా 75 రోజులయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నాలుగు పథకాలను ప్రారంభించిందని రాబోయే కాలంలో మిగిలిన పథకాలన్నింటినీ పూర్తి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల కోసమే శ్రమిస్తుందనే విషయం అందరికీ తెలుసునని గృహజ్యోతి పథకంలో గాని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకంలో గాని లబ్ధిదారుల పేర్లు ఎవరైనా రాకపోతే ఎవరు ఆందోళన చెందవలసినవసరం లేదని వెంటనే ఎంపీడీఓ, తహసీల్, మున్సిపల్ కార్యాలయంలో గాని అధికారులు సంప్రదించి వారికి ఆ స్కీన్ రాకపోవటానికి గల కారణాలను తెలుసుకొని వెంటనే అమలయ్యేలా చూసుకోవాలని, కార్యక్రమం ప్రతినెలా ఉంటుందని ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారని వారన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, ఎంపీపీలు నందినిరవితేజ, సునీత కృపయ్య, కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి గంధం రామకృష్ణ కొమ్మ నాగలక్ష్మి పందిరి అనిత గుంజా శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగునాయక్, ఎంపీటీసీలు బెజ్జం సాయి, జగ్గారెడ్డి, చలపతిరావు, కిరణ్, అంజిరెడ్డి, శంకర్రెడ్డి మెడ సురేందర్రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్హర్, ఉపాధ్యక్షులు సిద్దునాయక్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్, బి.వెంకటరెడ్డి, వార్డు ఇన్చార్జులు కోడిరెక్క ఇంద్ర కుమార్, మేకల శ్రీనివాస్, వెంకటకృష్ణ, యాదయ్య గౌడ్, బలరామ కృష్ణగౌడ్, అబ్దుల్లా, నాగిరెడ్డి, గోవర్ధనచారి, అమృతారెడ్డి, శ్రీనివాస్, ఉబ్బపల్లి కాశయ్య, హలీం, చక్రి కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు





మందమర్రి ఫిబ్రవరి 28: వార్త మిర్రర్ ప్రతినిధి : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు పట్టణంలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.పట్టణంలో ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల లలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ద్వితీయ భాష పరీక్షకు మోడల్ స్కూల్లో 289 విద్యార్థులకు గాను 254 మంది విద్యార్థులు, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 322 మంది విద్యార్థులకు గాను 311మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు యంత్రాంగం 144 సెక్షన్ ను విధించింది. కాగా నేటి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమవుతున్నాయి.ద్వితీయ సంవత్సరం ద్వితీయ భాష పరీక్షకు మోడల్ పాఠశాలలో 266 మంది విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 278 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షకు హాజరైయ్యే విద్యార్థులకు మొబైల్ ఫోన్స్, తదితర ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకు రాకూడదని సూచించారు.ఒక్క నిమిషం నిబంధన అమలులో ఉన్న నేపథ్యంలో విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు.



## కేజీబివి పాఠశాల అథ్లెటిక్ కు ఆర్థిక సహాయం అందజేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 28 ( వార్త మిర్రర్ ): గుజరాత్ రాష్ట్రంలో జరిగిన నేషనల్ ఇంటర్ డిస్టిక్స్ జూనియర్ అథ్లెటిక్ మీట్ లో పార్టిసిపేట్ చేసిన నారాయణపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల చెందిన పదవ తరగతి విద్యార్థిని సభావత్ రాజేశ్వరికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున 25 వేల రూపాయల చెక్కును అందజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.



## యాదాద్రి జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 395 మంది విద్యార్థులు గైర్హాజర్.!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లాలో బుధవారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, విభాగాల్లో మొత్తం 6,575 మంది విద్యార్థులకు గాను 6,180 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు జిల్లా నోడల్ అధికారిని శ్రీ రమణి తెలిపారు. 395 మంది విద్యార్థులు గైరాజరయ్యారని అన్నారు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని వెల్లడించారు



## ఓయూ ప్రొ..డా. సూర్యా ధనంజయ్ రచించిన కొంగు బంగారం గ్రంథాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 28.. గిరిజన కుంభమేళా "సమ్మక్క సారలమ్మ జాతర" చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాలపైన పరిశోధనాదృష్టితో ఆచార్య సూర్యా ధనంజయ్ రాసిన "కొంగు బంగారం (సమ్మక్క, సారలమ్మ)" గ్రంథాన్ని పంచాయత్ రాజ్, శిశు సంక్షేమ శాఖామాత్యులు సీతక్క ప్రగతి భవన్ లో బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమ్మక్క సారలమ్మ జాతర చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాల గురించి ప్రపంచానికి తెలియజేసే ఉద్దేశ్యంతో "కొంగు బంగారం (సమ్మక్క, సారలమ్మ)" అనే పేరున గ్రంథాన్ని రచించిన ఉస్మానియా తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య సూర్యాధనంజయ్ ను మంత్రి సీతక్క అభినందించారు. హైకోర్టు అడ్వకేటు, పూర్వ వాణిజ్యపన్నుల అసిస్టెంట్ కమీషనర్ డా. ధనంజయ్ నాయక్, నిజాం కళాశాల సహాయాచార్యుడు డా. రాజారాం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దళిత రైతులను చిన్న చూపు చూస్తున్న నారాయణపుర్ కరెంట్ ఏఈ వడ్డబోయిన దివ్య






సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 28 ( వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపుర్ మండల పుట్టపాక గ్రామానికి చెందిన సుక్క మారయ్య జనవరి 25తేదీన రైతు బోరు మోటర్ కనెక్షన్ కోసం ఏఈ గారికి అప్లై చేస్తే నాలుగు పోల్స్ పడతాయని 54 వేల రూపాయలు ఎస్టిమేషన్ వేశారు. వ్యవసాయం చేసుకొని బ్రతికే రైతు ఒకటి రెండు ఎకరల భూమి సాగు చేసుకునే రైతు 57,330 రూపాయలు వేల రూపాయలు ఎక్కడి నుండి తెచ్చి కట్టగలుగుతారని కనీసం రైతు పండించిన పంట రెండెకరాల భూమిలో నాలుగు సంవత్సరాలు కష్టపడితే కానీ రాణి 57,300 రూపాయలు రావు మారయ్య రైతు వాపోయాడు. కరెంటు ఏఈ కి డ్యూటీ మీద అవగాహన లేకపోవడం వల్ల ఎస్టిమేషన్ ఆమె సబ్ ఇంజనీర్ ప్రీతి కాకుండా పోల్ టూ పోల్ వర్కర్ ( కట్టర్) గా పని చేయాల్సిన కడగంచి ప్రభుని ఆఫీసులో కూర్చోబెట్టి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఎస్టిమేషన్స్ వేయిస్తున్నాడని, రైతులు పైసలతో వస్తే ఒకలా, పైసలు లేకుండా వస్తే ఒకలా చూస్తున్నారని మారయ్య వాపోయాడు. ఎంత మొరపెట్టుకున్నా కాని దళితుడన్న నేపంతోనే చిన్న చూపుతో అవహేళనతో మాట్లాడడం జరిగిందని బాధపడ్డారు. ఈ సమస్య పరిష్కారం కోసం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తాను అని విలేకరులతో మాట్లాడారు. నారాయణపురం సబ్ స్టేషన్ లో నేను ఆత్మహత్య చేసుకోవడం ఖాయం నా ఆత్మహత్యకు కారణం నారాయణపురం ఏఈ దివ్య, ప్రీతి మేడం ప్రభు కారణం అవుతారు అని అన్నారు. ఇదేనా రైతులకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికార చేతిలో అన్యాయం అయిపోతున్న నాలాంటి రైతులకి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుక్క మారయ్య, బరగాల ముసలయ్య, సుక్క పెద్ద ముత్తయ్య, సుక్క చిన్న ముత్తయ్య, రాములు, సత్తయ్య, సంతోష, ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎక్సెలెంట్ బాషా హై స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 28(వార్త మిర్రర్): జాతీయ సైన్స్ డే సందర్భంగా ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ నందు సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు అనేక నమూనాలు తయారు చేసి ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బండారు నరేంద్ర మాట్లాడుతూ దేశీయ సాంకేతికతను ఉపయోగించి సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో మన శాస్త్రవేత్తలు సాధించిన విజయాన్ని ఈ థీమ్ తెలియజేస్తుంది గత పది సంవత్సరాల కాలంలో సైంటిఫిక్ రంగాల్లో భారతదేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆయన అన్నారు. అదే విధంగా ప్రిన్సిపాల్ అంకం సురేష్ మాట్లాడుతూ రాబోయే కాలంలో సైన్స్ టెక్నాలజీ మరింతగా అభివృద్ధి చెందుతుంది అని విద్యార్థులు ఆ దిశ గా తమ ఆలోచన ధోరణి అలవార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎక్సెలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ ఖాదర్, కరస్పాండెంట్ ఎండీ యూసుఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండీ యాకుబ్ షరీఫ్, ముక్కు వెంకటనర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్, సైన్స్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

మందమర్రి ఫిబ్రవరి 28: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణ మేరు కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మార్కెట్ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్,పట్టణ కాంగ్రెస్ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి,మార్కెట్ కమిటీ సభ్యులు గంప ఆంజనేయులు,గుడ్ల శ్రీనివాస్ లు హాజరై,ముందుగా కుల దైవం జతగిరి శంకర దాసమయ్య చిత్రపటానికి కుల సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా మేరు కుల సంఘం పెద్దలను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం సంఘం అధ్యక్షుడు రాయబారపు వెంకన్న,గౌరవ అధ్యక్షుడు రాయబారపు జనార్దన్,ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ లు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం టైలర్స్ డే వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని,ఈ సంవత్సరం సైతం పెద్ద సంఖ్యలో టైలర్లు కార్యక్రమానికి హాజరుకావడం సంతోషకరమైని ఆనందం వ్యక్తం చేశారు. దర్జా లేని దర్జీ బతుకులు తమవని,అటువంటి ధీనమైన పరిస్థితిలో ఉన్న టైలర్ లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రవీందర్,కోశాధికారి మామిడిశెట్టి సూర్యనారాయణ,ఉపాధ్యక్షుడు గట్ల సారంగపాణి, సభ్యులు గంగన్న, కర్నె వెంకన్న, గజనాల రాజనర్సు, మామిడిశెట్టి శ్రీనివాస్ టైలర్ దుకాణాల యజమానులు, మహిళలు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 28 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం రోజున ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమైయాయి. వలిగొండ పట్టణ కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొత్తం 145 విద్యార్థిని విద్యార్థులకు గాను ముగ్గురు గైరాజర్ అయ్యారు.ఆదర్శ పాఠశాల/ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రంలో మొత్తం 178 విద్యార్థిని విద్యార్థులకు గాను ఆరుగురు గైరాజర్ అయ్యారు. వలిగొండ పట్టణ కేంద్రంలోని రెండు సెంటర్లలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పరీక్ష సమయం ఉదయం 9.00 గంటల నుండి ప్రారంభమై మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రశాంతంగా జరిగాయి.



## అక్రమ రవాణా వాహనాలను అరికట్టేందుకే చెక్‌పోస్ట్‌ల ఏర్పాట్లు: తహసీల్దార్ సూర్యనారాయణ



పినపాక ఫిబ్రవరి 28 (వార్త మిర్రర్): ఇసుక, మట్టి అక్రమ రవాణా వాహనాలను అరికట్టేందుకు పినపాక మండలంలో రెండు చోట్ల చెక్పోస్టులు ఏర్పాటు చేశామని పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ తెలియజేశారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో, దుగినేపల్లి వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఇసుక రవాణాపై గట్టి నిఘా పెట్టి చెక్పోస్ట్ వద్ద 24 గంటలు పర్యవేక్షిస్తున్నామని తెలియజేశారు. అనుమతులు లేకుండా ఇసుక మట్టి రవాణా చేస్తే మైనింగ్ వాల్టా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దిలీప్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సైన్స్ ఫేర్లతో విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల అవగాహన

### మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్,న్యాయవాది: కొండూరి బాలరాజు



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి: 28 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పాఠశాలలో సైన్స్ ఫేర్ లతో విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెరుగుతుందని పాఠశాలడైరెక్టర్,న్యాయవాదికొండూరు బాలరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫేర్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ సర్ సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న రోజు ఫిబ్రవరి 28న ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాలలో జరుపుతారనీ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పర్యావరణ, అటవీ,గ్లోబల్ వార్మింగ్ , చంద్రాయన్ అంతరిక్ష నమూనాలతో పాటు వివిధ సైన్స్ ప్రదర్శనలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించగా సైన్స్ ఫెయిర్ లోని నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం.థామస్ అబ్రహం,అనూప్, సాంద్రా,మహేష్, జేరిన్,మనూ,డార్లి, కావ్య, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.




# సేవాలాల్ స్ఫూర్తితో నేను కూడా మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను మూసి వేయించా

### సేవాలాల్ జయంతి వేడుకలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 28( వార్త మిర్రర్ ) : గిరిజన అభివృద్ధి శాఖ మరియు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణ పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ సంత్ సేవలల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ...సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి గిరిజన సాంప్రదాయంలో స్వాగతం పలికారు గిరిజనులు,, గిరిజన అభివృద్ధి శాఖ అధికారులు..గిరిజన తలపాగా తో సంత్ సేవాలాల్ మహారాజ్ పూజలో పాల్గొన్నా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అనంతరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆ కాలంలోనే అహింస పద్ధతి గురించి సమాజానికి తెలియజేసిన గొప్ప వ్యక్తి.. జంతు బలి లాంటి మూఢనమ్మకాలను, మత్తు పానీయాలకు బానిసలవుతున్న ప్రజలను మోటివేట్ చేయడానికి ఎన్నో ఉద్యమాలు చేశారు.. అంతటి మహానుభావుడు జయంతి వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం.. గత ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా మార్చింది గాని పంచాయతీ భవనాలను నిర్మించడానికి నిధులు ఇవ్వలేదు.. గిరిజనుల బ్రతుకులు బాగుపడలేదు.. గిరిజన తండాల సమస్యలను గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరిస్తాను.. మునుగోడు నియోజకవర్గంలో బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తా కెసిఆర్ ప్రతి కులానికి భవన్ కడతానని ప్రకటించాడు కానీ కట్టలేదు.. కానీ వేఎకరాల ఫామ్ హౌజ్ కట్టుకున్నాడు.. తన ఫామ్ హౌస్ చుట్టూ మంచి మంచి రోడ్లు వేయించుకున్నాడు.. కానీ గిరిజన తండాలలో మాత్రం రోడ్డు లేవు.. సేవాలాల్ స్ఫూర్తితో నేను కూడా మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను మూసి వేయించా వచ్చే సంవత్సరం సేవాలాల్ జయంతి 2000 మంది పేద గిరిజనులతో నిర్వహిస్తాం.. గిరిజనులకు కుటుంబాలను ఆదుకునే బాధ్యత నాది గిరిజన జాతిని అభివృద్ధి చేసే భాద్యత కాంగ్రెస్ ప్రభుత్వనిది ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, కరెంటు బిక్షపతి నాయక్,శీను నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి బాలు నాయక్, గిరిజన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వివిధ తండాల గిరిజనులు పాల్గొన్నారు.

# దేవరకొండ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో సిఎస్‌ను సస్పెండ్ చేయాలి




దేవరకొండ ఫిబ్రవరి 28 వార్త మిర్రర్ : దేవరకొండ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో సీఎస్ ను సస్పెండ్ చేయాలి అని విద్యార్థుల పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎగ్జామినేషన్ ఇన్విజిలేటర్ డ్యూటీలో భవిత జూనియర్ కళాశాలలో మ్యాథమెటిక్స్ లెక్చరర్ గా పని చేస్తూ అదేవిదంగా మోడల్ స్కూల్ లో కూడా గత రెండు మూడు నెలలు గా మ్యాథమెటిక్ లెక్చరర్ గా స్కూల్లో ఖాళీగా ఉన్నటువంటి మ్యాథమెటిక్స్ ఫ్యాకల్టీగా తీసుకున్న ప్రిన్సిపాల్ పరీక్ష కేంద్రంలో సి ఎస్ డ్యూటీల విషయంలో తప్పుడు నిర్ణయం తీసుకొని బైట కూడా ప్రైవేట్ లెక్చరర్ గా పని చేస్తున్న వారిని పరీక్ష కేంద్రంలో డ్యూటీ వేయడం జరిగింది పరీక్ష కేంద్రంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు విద్యార్థుల పేరెంట్స్ కూడా అక్కడ డ్యూటీలో ఉన్న మోడల్ స్కూల్ ఇన్విజిలేటర్ ని కూడా చెప్పడం జరిగింది అయినా సరే పేరెంట్స్ చెప్పిన వినిపించకుండా డ్యూటీలో చేర్చుకొని డ్యూటీ వేయడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు మొహమ్మద్ శోభన్ మాట్లాడుతూ ప్రవేట్ కళాశాలలో, మోడల్ స్కూల్లో మ్యాథమెటిక్స్ బోధిస్తున్న వాళ్లకు సీఎస్ డ్యూటీ వేయడం ప్రవేట్ కళాశాల విద్యార్థులకు చూచి రాతకు అవకాశం ఉందని అని మండిపడ్డారు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సిఎస్ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు లేని పక్షాన విద్యార్థులతో ఆందోళనలు కు పిలుపునిస్తామన్నారు..

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని బిజెపిని ఓడించాలి

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి



దేవరకొండ ఫిబ్రవరి 28 వార్త మిర్రర్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని బిజెపిని ఓడించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు బుధవారం నాడు దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో సిపిఐ దేవరకొండ నియోజకవర్గ సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ....బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిందని ఈ 10 సవత్సరాల కాలంలో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి మోడీ ప్రభుత్వం హామీని అమలు చేయలేదని అన్నారు.కేంద్ర బిజెపి మోడీ సర్కార్ కార్పొరేట్ ,మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వం ఎన్నికలలో భారత్ వెలిగిపోతుంది,అచ్చేదిన్ ఆయేగా ,విశ్వగురు , ఆత్మ నిర్భర్ భారత్ ,మేకి ఇన్ ఇండియా వంటి మోసపురిత హామీలు ఇచ్చినా ఏమీ ఓరగలేదని అన్నారు, బీజేపీ హయాంలో నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి పెరిగింది.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేసి సాగునీరు అందించాలని కోరారు. వచ్చే వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం దేపా సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,నియోజకవర్గ సమితి సభ్యులు ఎండి మైనోద్దీన్, తూ%శీ% బుచ్చిరెడ్డి, ఎస్ కానక చారి,కుంభం జయరాములు,యసాని పాండురంగ రెడ్డి,నూనె రామస్వామి,వలమల్ల ఆంజనేయులు,బొమ్మ అచ్చయ్య,జూలూరి వెంకట్రాములు,నూనె వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు...



# కోకో నేషనల్ లో వెండి పథకం సాధించిన విద్యార్థిని అభినందించిన పాఠశాల యాజమాన్యం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28.జార?ండ్ రాష్ట్రంలో నిర్వహించిన నేషనల్ 67 పాఠశాల స్థాయి కోకో గేమ్స్ లో కోరుట్ల పట్టనానికి చెందిన, కల్లూరు రోడ్డు తెలంగాణ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో చదువుతున్న గగులోత్ వినాయక్ వెండి పతకం సాధించినట్లు పాఠశాల అధ్యాపకులు పేర్కొన్నారు. వెండి పతకం సాధించిన వినాయక్ ను తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల స్కూల్ ప్రిన్సిపాల్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ప్రేమలత, పిఈటి అజయ్, ప్రణయ్ పాఠశాల సిబ్బంది అభినందించారు.



# బొడ్రాయి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ ఫిబ్రవరి 28 వార్త మిర్రర్ : ప్రతి ఒక్కరు దైవచింతనతో ఉండాలని అప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుంది అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో బుధవారం నాడు నిర్వహించిన బొడ్రాయి వార్షికోత్సవంలో ముఖ్య అతిథులుగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాను యాదవ్,మాజీ మార్కెట్ చైర్మన్మక్కమల్ల వెంకటయ్య గౌడ్, శీరందాసు కృష్ణయ్య,పీసీసీ సభ్యులు జాల నర్సింహారెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, పిసిసి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి,పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రుక్మ రెడ్డి,డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు,మాజీ సర్పంచ్ యాదయ్య,మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,అంబెద్కర్, సుభాష్, మహేందర్, అజయ్,లింగం, తదితరులు ఉన్నారు..



# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

### విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించిన నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ డాక్టర్ గ్రేగ్ సెమేంజా

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 28... పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విజ్ఞాన యాత్రలో భాగంగా కీసర పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయం కు వెళ్లారు. ముఖ్యఅతిథిగా నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ గ్రేగ్ సెమేంజా గారు విచ్చేశారు. వారు ఉపన్యాసిస్తూ కణాలు ఆక్సిజన్ లభ్యతను ఎలా గ్రహించి మరియు స్వీకరించాలో కనుగొన్నందుకు 2019 నోబెల్ బహుమతిని అందుకున్నానని చెప్పారు. హెచ్ ఐ ఎఫ్ ప్రోటీలను వ్యక్తీకరించే జన్యు శ్రేణుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అడిగినటువంటి ప్రశ్నలకు చక్కగా సమాధానాలను ఇచ్చారు. తను సైన్స్ టీచర్ వల్లనే సైన్స్ సబ్జెక్ట్ అంటే చాలా ఇష్టం అని చెప్పారు. విద్యార్థులందరు తమ తమ ఆసక్తి కలిగిన రంగాలలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను సాధించాలని ఆకాంక్షించారు.




# ఉచిత వెబ్ డిసైనింగ్ ట్రైనింగ్ పోస్టర్ ఆవిష్కరించిన డిఎస్పీ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణ యువతి, యువకులు ఐటీ రంగ ఔత్సాహికుల కొరకు రోబోకలాం టెక్నాలజీస్ సంస్థ సౌజన్యంతో జాబ్ ఓరియంటెడ్ ట్రైనింగ్ పోస్టర్స్ ను మిర్యాలగూడ డిఎస్పీ ఎం. రాజశేఖర్ రాజు బుధవారం పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. సామరిటన్స్ స్టాండ్ అప్ అర్గనైజేషన్ ఆందుబాటులోకి తెచ్చిందని ఈ సందర్భంగా ట్రైనర్స్ అండ్ వాలంటీర్స్ సంస్థ అధ్యక్షుడు ఎండిసాజీద్ అన్నారు. ట్రైనింగ్ లో వెబ్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా మేనేజ్మెంట్ పై శిక్షణ జరుగుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నగర యువత స్కిల్స్ ని డెవలప్ చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. 45 రోజుల పాటు జరిగే శిక్షణలో ఏదైన డిగ్రీ పాస్, ఫెయిలయిన విద్యార్థులు, జాబ్స్ కోసం ప్రయత్నిస్తున్న వారు అవకాశాన్ని వినియోగించడానికి bit.ly/digitalMLG నందు క్లిక్ చేయాలన్నారు. సామారిటన్స్ సంస్థ ద్వారా 2014 నుండి ఎంతో మంది విద్యార్థులు లబ్ధి పొంది ఉన్నత స్థానాలలో సేవలందిస్తున్నామన్నారు. అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రసన్న కుమార్, రమేష్, నేమత్ పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038